అల్వాల్, వెంకటాపురం డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటన


వెంకటాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు

అల్వాల్: అల్వాల్ సర్కిల్ వెంకటాపురం, అల్వాల్ డివిజన్లలో చిన రాయిని చెరువు బొటిలెట్ నుంచి దినకరనగర్ మీదుగా వెంకటాపురం కల్వర్టు వరకు ఉన్న ఓపెన్ డ్రైనేజీను బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితా నిరీక్షేశ్వర్, అధికారులతో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్లలో కాలనీలు ముంపునకు గురికాకుండా, వీలైనంత వరకు నాలాలను వెడల్పు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కిషోర్‌గౌడ్, మోహన్, మల్లేష్‌గౌడ్, యాదగిరిగౌడ్, శరత్, గిరి, అనిల్, ప్రేమ్ కుమార్, కాలనీవాసులు సతీష్, రాకేష్, నాగప్ప, విశాల్, దేవ్ ప్రసాద్, కృష్ణమాచారి, సత్యనారాయణ, నవీన్, డేవిడ్‌మార్, నరసమ్మ, నందిని తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాల్లో డీసీ తనిఖీ


వెంకటాపురంలో బస్తీ దవాఖానాను తనిఖీ చేస్తున్న డీసీ శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం వెంకటాపురం, గోకుల్‌నగర్ బస్తీ దవాఖానాలను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల వివరాలను అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు నమోదైతే వెంటనే సంబంధిత ఎంటమాలజీ సిబ్బందికి తెలియచేయాలన్నారు. అనంతరం వెంకటాపురం గోపాల్‌నగర్‌లో డెంగీ సోకిన వ్యక్తి ఇంటి పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో బస్తీ దవాఖానా వైద్యులు, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ అనిల్‌కుమార్, సూపర్‌వైజర్లు రాజు, గణేష్, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ విజేత మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా జట్టు


ట్రోఫీలతో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బాస్కెట్‌బాల్ బాలికల టీమ్

అల్వాల్: మహబూబ్‌నగర్‌లో జరిగిన ఐదో రాష్ట్ర అండర్–16 బాస్కెట్‌బాల్ బాలికల విభాగంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 17 జట్లు పాల్గొనగా ఫైనల్‌లో వికారాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి జట్లు తలపడ్డాయి. రెండు పాయింట్ల తేడాతో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా విజయం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నార్సల్ ఇసాక్ జట్టు కోచ్ శ్రీధర్, జట్టుసభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి పవన్, ఉపాధ్యాయులు రవి, పలివెలకుల విశాల్ తదితరులు పాల్గొన్నారు.

పార్కును అభివృద్ధి చేయాలి: కార్పొరేటర్


పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ ఎంబీహెచ్ కాలనీలో చిన్న పిల్లల పార్కును అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ అన్నారు. అనంతరం మల్కాజిగిరి సర్కిల్ అర్బన్ బయో డైవర్సిటీ మేనేజర్, మహేశ్వరి, సూపర్‌వైజర్ శ్రీ వెంకటేష్ కలిసి ఎంబీహెచ్ కాలనీలోని చిన్న పిల్లల పార్కును అభివృద్ధి చేసే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ సూచించారు. పిల్లలకు ఆట పరికరాలు తీరు, పెద్దవాళ్లకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతోపాటు కాలనీలో మొక్కలను నాటాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, బీజేపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

మౌలాలి సమస్యలు పట్టించుకోండి


ఎం.డి.కి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మౌలాలి: మౌలాలి హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్ ఎం.డి.అశోక్‌రెడ్డిని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్ కలిసి యూజీడీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీవీ సూర్య కాలనీ, ఆర్కేహెచ్ కాలనీ, వీవీ గార్డెన్, సంతోషిమానగర్, లక్ష్మీనగర్, సాయినారాయణ కాలనీల్లో ఎన్నో రోజులుగా పొంగిపొర్లుతున్న మ్యాన్‌హోల్ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేత శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామంతాపూర్: ఉప్పల్ భగాయత్ సబ్ స్టేషన్ పరిధిలోని రామ్‌రెడ్డినగర్, లక్ష్మీనారాయణనగర్, విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బాలకృష్ణనగర్, కేటీఆర్‌నగర్, సాయి కృష్ణ కాలనీ, శ్రీరామ కాలనీ, వెంకట్ సాయినగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, మల్లాపూర్, సత్యానగర్, లక్ష్మీశ్రీకాంత్‌నగర్, కేటీఆర్‌నగర్, భరత్‌నగర్, కామాక్షిపురం, వాసవినగర్, రామ్‌రెడ్డినగర్, బీడీ కాలనీ, గాంధీనగర్, నేతాజీనగర్, అరవింద్‌నగర్, శ్రీరమణపురం, పద్మ కాలనీ, శ్రీరామ కాలనీ, కేటీఆర్ కాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, జీహెచ్‌ఎంసీ డంపింగ్ యార్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అందుకు ప్రజలు సహకరించాలని సబ్ స్టేషన్ ఏఈ ఏ.కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు.

కిటకిటలాడిన అభయాంజనేయ ఆలయం


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, శివారెడ్డి

ఉప్పల్: ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్వామి వారి కావరోహణపురస్సర కార్యక్రమం భక్తుల తాకిడితో బుధవారం కిటకిటలాడింది. వందలది భక్తులు వచ్చి స్వామివారి హోమాన్ని కనులారా తిలకించారు. దేవాలయ నిర్మాణంలో ఉన్నందున గత కొన్ని నెలలు స్వామి దర్శనాలను ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు నిలిపివేశారు. ఆలయ నిర్మాణం పూర్తవ్వగానే గత సోమవారం నుంచి ఆలయ పునఃప్రారంభ వేడుకలు, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో స్వామి వారి దర్శనానికి వీవీఐపీ తాకిడి పెరిగింది. బుధవారం స్వామి వారికి ఉదయం ఆరుగంటల నుంచే సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గర్భన్యాస, కళావరోహణాంగ అష్టోత్తర సహస్ర మూలమంత్ర హోమం, యంత్ర ప్రతిష్ఠ, స్వామి వారి శివ పంచాయతన ప్రతిష్ఠ, సుబ్రమణ్య స్వామి ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడి నిర్మాణానికి నిధులు ఇచ్చిన సంతోష్ నందా దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు, ఈవో భాగ్యలక్ష్మి, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


హాజరైన భక్తులు, గర్భగుడి నిధుల దాత సంతోష్ నందా తదితరులు

అభివృద్ధి పనుల పరిశీలన



ఉప్పల్: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా నిత్యం అధికారులు పర్యవేక్షించాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కోరారు. చిలుకానగర్ డివిజన్ పరిధిలో బుధవారం నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. చిలుకానగర్ మర్రి చెట్టు నుంచి శివాలయం వరకు రూ. 36 లక్షల వ్యయంతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో రాజీపడకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ నేత బన్నాల ప్రవీణ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు భాగ్యనగరం నెలవు

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్: మహానగరం అన్ని మతాలకు నెలవని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ విజయపురి కాలనీ రామ స్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండప నిర్వాహకుల అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని మతాల వారు అన్ని పండుగలను జరుపుకుంటారని గుర్తు చేశారు. నగరంలో జరిగే అతి పెద్ద ఉత్సవం వినాయక నవరాత్రి పండుగ అని దాన్ని అందరు ఆనందంగా జరుపుకునే విధంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ పండుగను మంచి వాతావరణంలో జరుపుకోవాలని ముఖ్యంగా వరదలను దృష్టిలో పెట్టుకుని సమన్వయంతో సూచించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జెట్ల కిషోర్, కందికంటి అశోక్ కుమార్ గౌడ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, రవీందర్‌రెడ్డి, చింతల నర్సింహారెడ్డి, ఉత్సవ సమితి ప్రతినిధులు, మండప నిర్వాహకులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో వివాహిత ఆత్మహత్య

కుషాయిగూడ: జీవితంపై విరక్తితో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీకి చెందిన బొట్ల వీరనారాయణమ్మ (38) గత కొంత కాలంగా తలనొప్పితో బాధపడుతుంది. ఎక్కడ వైద్యం చేయించుకున్న నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇరుగు పొరుగు గమనించి ఆమె భర్తకు సమాచారం ఇవ్వగా అతడు వచ్చి చూడగా అప్పటికే నారాయణమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

హస్తినాపురిలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ పర్యటన

కాప్రా: హస్తినాపురిలో నెలకొన్న సమస్యలపై స్థానికుల ఫిర్యాదుతో బుధవారం ఆయా కాలనీలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శానిటేషన్, సీసీరోడ్లు వంటి సమస్యలపై స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హస్తినాపురిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు కార్పొరేటర్ స్వర్ణరాజ్ తెలిపారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు తెలిపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాప్రా చెరువును పరిశీలించిన ఏసీపీ మహేష్

కాప్రా: ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కుషాయిగూడ ఏసీపీ మహేష్ తెలిపారు. బుధవారం ఏఎస్‌రావు నగర్ కార్పొరేటర్ స్వర్ణరాజ్‌తో కలిసి కాప్రా చెరువును పరిశీలించారు. గణనాథుల నిమజ్జనం కోసం చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ స్వర్ణరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, శానిటేషన్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ సిబ్బంది సమన్వయంతో పని చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించినట్లు తెలిపారు.

శ్రీకృష్ణుడిని ఆరాధిస్తే అన్నీ శుభాలే

మల్లాపూర్: శ్రీకృష్ణుడిని ఆరాధిస్తే అన్నీ శుభాలే అని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ శ్రీ భ్రమరాంబ కేశవ్వ, మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి కృష్ణయాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి కృష్ణయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బెదిరింపు కాల్స్‌పై కార్పొరేటర్ శ్రవణ్ ఫిర్యాదు

మల్కాజిగిరి: బెదిరింపు కాల్స్‌కు భయపడే వ్యక్తిని కాదని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఎంఐఎం నేతలు చెరువును కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మంగళవారం ఆయన ఫిర్యాదు చేశారు. శ్రవణ్ మాట్లాడుతూ హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో పలు నెంబర్ల నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని చెప్పారు. బెదిరింపు కాల్స్‌పై ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీసులు స్పందించకపోవడంతో సంబంధిత సెల్ నెంబర్ ఎస్‌పీకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశానన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి


పూజల్లో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. 6వ డివిజన్‌లో ఆంజనేయస్వామి దేవాలయ స్లాబ్ శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 18వ డివిజన్ పరిధిలోని ఆక్షతి టౌన్ షిప్‌లో వినాయక విగ్రహ ప్రతిష్ఠ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని, దైవ చింతన కలిగి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నాయకులు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబరాలు



రామంతాపూర్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసినందుకు బుధవారం మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పటాకులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులకు గురిచేయాలన్న చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తాండ్ర శ్రీకాంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా పరమేశ్వర్‌రెడ్డిని కలిశారు. తనపై నమ్మకంతో పదవి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

బోడుప్పల్: డివిజన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు 21వ డివిజన్ కార్పొరేటర్ భాక్యా సుమ నాయక్ అన్నారు. 21వ డివిజన్‌లో రూ. 9 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, మరమ్మతు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎల్లు గొండయ్య, సూర్యప్రకాశ్‌రెడ్డి, ప్రకాశ్ ముదిరాజ్, రాజేశ్వర్, సంజీవయ్య పాల్గొన్నారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

మల్కాజిగిరి: వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) 18వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా అధ్యక్షుడు వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో ఘనంగా నిర్వహించారు. జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. వినయ్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి మంద కృష్ణమాదిగ ఏర్పాటు చేసిన వీహెచ్‌పీఎస్ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనర్సింహస్వామినగర్ చౌరస్తా వద్ద ఉన్న నల్ల పోచమ్మ, మహంకాళి అమ్మవార్ల దేవాలయ పునర్నిర్మాణ పనులను బుధవారం స్థానిక కాలనీవాసులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సాధు, పరమేష్, సత్యనారాయణ, కందిమల్ల నాగరాజు, లక్ష్మీలతరాజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ గడప పూజ



మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్ నిర్మాణంలో భాగంగా ఘనంగా ఆలయ గడప పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వై.మల్లేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బోడుప్పల్: అర్హులైన ప్రతి పేదవారు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన బోడుప్పల్ సూరజ్‌నగర్ కాలనీకి చెందిన వినోద్‌కుమార్‌కు రూ. 27 వేలు, జహంగీర్‌నగర్‌కు చెందిన లక్ష్మికి రూ. 42 వేల చెక్కులను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో అలసత్వం వీడాలి: కార్పొరేటర్



గౌతంనగర్: అభివృద్ధి పనుల్లో అలసత్వం వీడాలని కార్పొరేటర్ మేకల సునీతారామయాదవ్ అన్నారు. మల్లికార్జుననగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అలసత్వం వీడాలని, నాణ్యతాప్రమాణాలు పాటించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కోరారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజాసహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందుకోసం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, సిద్దిరాములు, బైరు అనిల్, కిట్టు, మల్లేష్‌యాదవ్, నర్సింగ్, శ్రీరాములుయాదవ్, శ్రీను, శంకర్, సతీష్, సూర్యప్రకాష్, శ్రీనివాస్, కృష్ణయాదవ్, భాను, బాబి, శేఖర్, వాసుదేవ్‌రావు, హబీబ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఆర్‌బీఐ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

ఉస్మానియా యూనివర్సిటీ: రిజర్వుర్డు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 90వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే క్విజ్ పోటీలకు ఓయూ డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చు అని రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. నాలుగు స్థాయిలలో జరిగే ఆన్‌లైన్ క్విజ్ పోటీలో మొదటి రౌండ్‌లో డిగ్రీ విద్యార్థులందరూ పాల్గొనవచ్చు. మొదటి రౌండ్‌లో విజేతలు రెండో రౌండ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు అర్హులు, రాష్ట్ర స్థాయి విజేతలు మూడో రౌండ్‌లో జోనల్ స్థాయిలో పోటీ పడాల్సి ఉంటుంది. జోనల్ రౌండ్ విజేతలు జాతీయ స్థాయిలో జరిగే గ్రాండ్ ఫైనల్ పోటీ పడతారు. విజేతలకు నగదును బహుమతి అందజేయనున్నారు. ఆసక్తి గల విద్యార్థులు htt pr://r bi90q uiz.i n అనే వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

ప్రజలకు జవాబుదారీగా పనిచేయండి

అధికారులకు ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి సూచన


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులను సూచించారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మణి ఎన్‌క్లేవ్, ఓం శ్రీ అపార్ట్‌మెంట్‌వాసులతో కలిసి మల్కాజిగిరి సర్కిల్ డీసీ కార్యాలయంలో డీసీ, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. శానిటేషన్, రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదు వస్తే అధికారులు స్పందించడం తగదన్నారు. సమావేశంలో డీఈ మహేష్, ఏడీఈ ముత్యయ్య, ఏఈ వెంకటేష్, డీఈ మహేష్, టీపీఓ తుల్జాసింగ్, ఏఈ సృజన తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో బీజేపీ 'సభ్యత్వ డ్రైవ్'



అల్వాల్: నేరేడ్‌మెట్ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ డ్రైవ్‌పై బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాగ జయశ్రీ ఆధ్వర్యంలో బుధవారం యాపాల్ ఎన్‌క్లేవ్ కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డివిజన్ పరిధిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణబాబు, నాయకులు ధనలక్ష్మి, రమణారెడ్డి, సుదాకర్, పర్వతాలు, దినేష్, వెంకటేష్, ఆదిత్య, పవన్, రాజిరెడ్డి, రఘురామ్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంజాయి విక్రేత అరెస్ట్


అరెస్టు అయిన సమీర్, స్వాధీనం చేసుకున్న గంజాయి

మల్కాజిగిరి: ఔరంగాబాద్ నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్న యువకుడిని మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన సమీర్ వాంగ్రేర్ (19) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ శ్రీకృష్ణనగర్ కాలనీలో నివాసముంటున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు బాలాజీ ఫంక్షన్‌హాల్ వద్ద సమీర్ వాంగ్రేర్‌తో పాటు మరొక బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి కిలో గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని సమీర్‌ను రిమాండ్‌కు తరలించారు. గతంలో ఎవరైనా గంజాయి విక్రయించారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657